భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

1. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు _____ తో ముడిపడి ఉన్నాయి.
2. వ్యవసాయం, చేపలు పట్టడం, తోటల పెంపకం _____ రంగంలో భాగం
3. 35 లక్షల రూపాయలకు మించని మూలధన పెట్టుబడి ఉన్న సంస్థలు _____ లో భాగంగా ఉంటాయి.
4. అన్ని పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి అత్యావశ్యక ఉత్పాదకాలను _____ సమకూ రుస్తాయి.
5. _____ పరిశ్రమలు యంత్రాలు, సామగ్రిని సప్లయ్ చేస్తాయి.
6. నిర్మాణం, తయారీ పరిశ్రమలు _____రంగంలో ఉంటాయి.
7. _____ కాలంలో పారిశ్రామిక మాంద్యం వేగ క్షీణతలను గమనించవచ్చు.
8. భారతదేశంలో _____ కేంద్రబ్యాంక్‌గా ద్రవ్యాధిపత్యాన్ని కలిగి ఉంది.
9. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు _____ నిబంధనలకు లోబడి ఉన్నాయి.
10. బ్యాంకింగ్, వాణిజ్యం, ప్రసార సాధనాలు _____ రంగంలో ఉపాధి కల్పిస్తాయి.
11. దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్‌లు _____ ఆధీనంలో ఉంటాయి.
12. భారతదేశంలో సగటు కమత పరిమాణం _____
13. మనదేశంలో ద్వితీయ, తృతీయ రంగాల కంటే _____రంగంలో ఉపాధి పొందుతున్న ప్రజల సంఖ్య ఎక్కువగా ఉంది.
14. అభివృద్ధి చెందిన దేశాల్లో _____ వల్ల వచ్చే జాతీయాదాయం చాలా తక్కువ.
15. ప్రస్తుతం మన దేశంలో సుమారు _____ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు.
16. జమిందారీ, మహల్వారీ, రైత్వారీ వ్యవస్థలను రద్దు చేయడం ద్వారా భూ యాజమాన్య హక్కును _____ లకు కల్పించారు.
17. సాంకేతిక వ్యవసాయ పద్ధతుల ద్వారా _____ పంట ఉత్పత్తి బాగా పెరిగింది.
18. ఒక సంస్థలో వాటాదారు నియతిని _____ అంటారు.
19. FERA అంటే _____.
20. FERA(1970) ప్రకారం _____ శాతంపైగా ఈక్విటీ విదేశీయులకు చెందితే ఆ సంస్థ విదేశీ రంగ సంస్థ.
21. _____ పరిశ్రమలు ఉత్పత్తి ప్రక్రియలో ఉపయో గించే వస్తువులను తయారు చేస్తాయి.
22. గడియారాలు, సైకిళ్లు, టీవీ వంటి వస్తువులను తయారు చేసే పరిశ్రమలను _____పరిశ్రమలు అంటారు.
23. ఆర్థిక వ్యవస్థకు ప్రథమ, ద్వితీయ రంగాలు పుష్టి చేకూరిస్తే _____ రంగం నవీకరణను సూచిస్తుంది.

24. 1994 టెలికం విధానం _____ పెట్టుబడికి ప్రోత్సాహమిచ్చింది.

25. ఆర్థిక వ్యవస్థలో మూడు రకాలైన వృత్తి రంగాలున్నాయి. అవి: _____ రంగాలు.

26. మనదేశంలో వరి దిగుబడి హెక్టారుకు _____ క్వింటాళ్లయితే, ఉత్తర కొరియాలో 75 క్వింటాళ్లు.

జవాబులు

1. హరిత విప్లవం; 2. ప్రాథమిక; 3. చిన్నతరహా పరిశ్రమలు; 4. మౌలిక పరిశ్రమలు; 5. ఉత్పాదక వస్తు; 6. ద్వితీయ; 7. 1960–70; 8. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; 9. ఆర్‌బీఐ యాక్ట్; 10. తృతీయ; 11. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; 12.1.68 హెక్టార్లు; 13. ప్రాథమిక; 14. వ్యవసాయం; 15. 58; 16. కౌలుదారు; 17.గోధుమ; 18. ఈక్విటీ; 19. విదేశీ మారక క్రమబద్ధీకరణ చట్టం; 20. 40; 21. మధ్య తరహా వస్తువుల; 22. వినియోగదారుల వస్తువుల; 23. సేవా; 24. ప్రైవేట్; 25. ప్రథమ (వ్యవసాయం), ద్వితీయ(పారిశ్రామిక), తృతీయ (సేవా); 26. 17.5

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు:

1. భారత ఆర్థిక వ్యవస్థలోని వృత్తి వ్యవస్థ నిర్మాణాన్ని వివరించండి?
2. భారత వ్యవసాయరంగంలో కమత పరిమాణం, ఉత్పాదకతల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి?
3. భారత ఆర్థిక వ్యవస్థలో సేవారంగం ప్రాముఖ్యతను వివరించండి?

2 మార్కులు

1. భారత్‌లో బ్యాంకింగ్, ద్రవ్య సంస్థల పాత్ర ఏమిటి?
2. భారత పారిశ్రామికీకరణలో ప్రభుత్వ రంగ పాత్ర ఏమిటి?
3. ద్రవ్య వ్యవస్థలోని ద్రవ్య రకాలను పేర్కొనండి?

1. మార్కు

1. FERA అంటే ఏమిటి?
2. మౌలిక పరిశ్రమలు అంటే ఏమిటి?
3. RBIను విస్తరించండి?